

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 7 డిసెంబరు 2024

## గృహ జ్యోతి పథకం
## విద్యుత్ వినియోగదారుల పాలిట వరం

### : కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి



మిగతా 8లో

## పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### : జిల్లా కలెక్టర్ల ఆదేశాలు




మిగతా 4లో

## ప్రజా పాలన ప్రజా-విజయోత్సవలలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సన్మానించి స్వెటర్లను మరియు నిత్యవసర సరుకులను అందజేసిన ఎమ్మెల్యే




మిగతా 5లో

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి




మిగతా 5లో

# మాణిక్ ప్రభు మందిరంలో భక్తులకు గురు చరిత్ర పుస్తకాలు అందజేసినది: విగ్రాం రాజన్ గౌడ్



## విగ్నేశ్వర ప్రతిష్ట ఉత్సవాలు

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : దత్త జయంతి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలోని మార్తాండ మాణిక్యప్రభు మందిరంలో శుక్రవారం విగ్రాం రాజన్ గౌడ్ పలువు భక్తులకు గురు చరిత్ర పుస్తకాలను ఆలయ కమిటీ బాధ్యుల సమక్షంలో పంపిణీ చేశారు.. శనివారం నుండి ఆలయంలో భక్తులు గురు చరిత్ర. పుస్తక పఠనం వారం రోజులపాటు సప్తహ కార్యక్రమంలో భాగంగా పఠించడం జరుగుతుందన్నారు.. మాణిక్ ప్రభు మందిరంలో విఙ్ఞేశ్వరుడి ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను సైతం నిర్వహించారు.. ఆలయ పూజారులు రాయల కృష్ణ శర్మ.. అభిలాష్ శర్మ వేద బ్రాహ్మణ పండితుల మంత్రచారాలతో విఘ్నేశ్వరుడి ప్రతిష్ట.. భక్తులకు గురు చరిత్ర పుస్తకాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పున్నయ్య.. సర్వేశ్వర్. కాంతం. సత్యనారాయణ.. రవి వర్మ హరికిషన్.. సీతారామారావు దేశ్పాండే. సతీష్ గౌడ్.. రామకృష్ణ.. సాయి తేజ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# అయ్యప్ప స్వాముల సన్నిధానం కొరకై భూమి పూజ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల సన్నిధానం కొరకై గ్రామంలోని దేవాలయ భూమి ఆవరణలో భూమి పూజ చేపట్టడం జరిగిందని గురు స్వాములు మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,భీమయ్య,తీగలఎర్ర గౌడ్, అన్నారు అయ్యప్ప మాలాధారణలో 32 మంది స్వాములు మాల ధరించడం జరిగిందని అయ్యప్ప స్వాముల కోసం సన్నిధానం కొరకు భూమి పూజ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలోగురు స్వాములు నాతి లక్ష్మా గౌడ్,కొండయ్య, వెంకటస్వామి, తీగల శ్రీనివాస్,గౌడ్,బుర్ర సంతోష్ గౌడ్,బుర్ర సంతోష్ గౌడ్,రమేష్,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి**

**- టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల రవి : మండల పార్టీ అధ్యక్షులు విట్టల్**



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలంలోని టీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ జిల్లా నాయకులు ఎర్రోళ్ల రవి మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణి ప్రజాస్వామ్యంలో సమంజసం కాదని ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు శాంతి భద్రతల పేరుతో మండల టిఆర్ఎస్ నాయకులను ఉదయమే పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారమిస్తే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతుంది ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు పోరాటం ఆగదు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రుక్మద్దీన్ సత్యానందం నాగయ్య అరవింద్ రెడ్డి ప్రవీణ్ కుమార్ ప్రభు బుచ్చయ్య నర్సింలు నామ్య నాయక్ పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణలో భాగస్వామ్యం కావాలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఆవరణలో అడవులను అగ్ని బారి నుండి కాపాడి పర్యావరణ సంరక్షణలో అందరం భాగస్వామ్యం అవుదాం అనే అంశంపై అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరారు. మానవ తప్పిదాల వల్ల అడవులు దహించుక పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. కొందరి నిర్లక్ష్యం వల్ల అడవులు దహించుకుపోతున్నాయని తెలియజేశారు . ప్రజలందరూ గ్రహించి ప్రతి ఒక్కరం అడవుల సంరక్షణ కోసం కృషి చేయాలని కోరారు . అనంతరం విద్యార్థులకు అడవులపై వ్యాసరచన నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం స్వప్నా రెడ్డి, ఫారెస్ట్



సెక్షన్ ఆఫీసర్ మల్లేశం , ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అనురాధ తో పాటు ఉపాధ్యాయులు ,ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన ద్వార స్థాపన

**పునర్నిర్మాణంలో భాగంగా చురుగ్గా కొనసాగుతున్న ఆలయ పనులు - తమిళనాడు శిల్పులచే నిర్మాణం పనులు - కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణ**



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా శుక్రవారం నాడు ఆలయ ధర్మకర్తలు ఆలయ ప్రధాన ద్వార స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల చే ఈ కార్యక్రమానికి నిర్వహించారు. సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయం మంటపం మరియు గోపురం భాగం



పాక్షికం గా దెబ్బతినడంతో ఆలయ ధర్మకర్తలు ఆలయాన్ని తొలగించి అదే స్థానంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో తమిళనాడు శిల్పులచే పునర్నిర్మాణ పనులు చేపట్టాడు. తమిళనాడుకు చెందిన 15 మంది శిల్పులు ఆలయ నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారు ఈ ఆలయంనిర్మాణంలో పూర్తిగా ఆళ్లగడ్డ నుండి తెప్పించిన కృష్ణశిల నల్లరాతిని వాడి నిర్మాణం చేపట్టడం విశేషం, తమిళ నాడు శిల్పులు ఆ రాతిని తమ నైపుణ్యాన్ని చాటి అందంగా మలిచి ఆలయాన్ని సుందరంగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే బాలాలయం నిర్మించి దాంట్లో వేణుగోపాల్ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి స్వామివారికి నిత్య పూజలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి. వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాన్ని సుందరంగా అలంకరించి ప్రతి సంవత్సరము పెద్ద ఎత్తున వేడుకలు జరుపుతున్నారు. ఆలయ ధర్మకర్తలు స్వర్గీయ శేషాచారి పంతులు గారి కుమారులు తమ భుజాలపై వేసుకొని సొంత నిధులతో ఆంయ పునర్నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణంలో అధిక భాగం పనులు పూర్తయ్యాయని వచ్చే ఉగాది నాటికి పూర్తి నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు.

# సైబర్ నేరల పట్ల విద్యార్థులకు అవగాహన

## జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి సతీష్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సతీష్ అవగాహన కల్పించారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల జరుగుతున్న మోసాలపై ఆయన అవగాహన కల్పించారు.. డ్రగ్స్ వినియోగం .. షీ టీం పనితీరు గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. వికలాంగ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం.. పీజీహెచ్ఎం రాజేశ్వర్.. కాంప్లెక్స్ హెచ్ఎం విట్టల్.. ఎస్ఆర్పి ప్రసన్న.. ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పుస్తె మట్టెలందించిన కాముని రాజేశం



సిద్దిపేట:మేజర్ న్యూస్:పేదవారికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నాడు కాముని రాజేశం.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన కూరపాటి పుష్ప,బాలరాజుల కూతురు రుచిత వివాహానికి శుక్రవారం సిద్దిపేట పద్మశాలి సమాజం మాజీ అధ్యక్షుడు కాముని రాజేశం పుస్తె మట్టెలను అందజేశారు.ఈ సందర్భంగా కాముని రాజేశం మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆ బాధ్యతలు నిర్వర్తించడంలో ఎంతో సంతృప్తి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాముని రాజేశం కుటుంబ సభ్యులు,సిద్దిపేట పద్మశాలి సమాజం మాజీ ఉపాధ్యక్షుడు ఇప్ప కాయల శ్రీహరి, మామిడాల తిరుపతి,కాముని నగేశ్ పాల్గొన్నారు.

# జీవో 317 ను రద్దు చేయాలి




రామాయంపేట మేజర్ న్యూస్ : స్థానికతను ఆధారంగా చేసుకుని ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో జీవో 317 కారణంగా చాలా మంది ఉపాధ్యాయులు,ఉద్యోగులు పక్క జిల్లాలకు కేటాయింపబడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన 48 గంటలలోపు 317 జీవోను రద్దు పరుస్తామన్నారు. వారు ఇచ్చిన మాట ప్రకారం 317 జీవో ను రద్దు పరచి ఉద్యోగ, ఉపాధ్యాయులు అందర్నీ స్థానిక జిల్లాలకు కేటాయించవలసిందిగా నిజాంపేట మండల రాంపూర్ లో తపస్ మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి,ఉపాధ్యాయులు అర్జున్, చంద్రకాంత్, నరేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో సమ సమాజాన్ని నిర్మిద్దాం

## టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం



సిద్ధిపేట:మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాణ కర్త బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడని టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు.శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిద్దిపేటలోని పాత బస్టాండ్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు చంద్రం.ఈ సందర్భంగా స్థానిక పట్టణాధ్యక్షుడు అత్తూ ఇమామ్,కౌన్సిలర్ సాకి ఆనంద్ లతో కలిసి దరిపల్లి చంద్రం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కొందరి వాడు కాదని ఆయన సేవలు ఏ ఒక్క వర్గానికో సొంతం కాదని ఆయన అందరివాడని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడని తెలిపారు.ప్రజలకు రిజర్వేషన్ల ద్వారా హక్కులు కల్పించడమే కాకుండా విధులను కూడా సూచించారని ప్రతి ఒక్కరికి బాధ్యతను గుర్తు చేశారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లె తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బడుగు బలహీన వర్గాల కోసం దళితుల అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన ఆశయ సాధనలో సమ సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రియాజుద్దీన్, ఆలకుంట మహేందర్,గయాజు–ద్దీన్ తప్పేట శంకర్,గ్యాదరి మధు, ఫయాజ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం




రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి కన్నే స్వామి స్వగృహంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వామి భీమయ్య,రెడ్డి శెట్టి రవీందర్,ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ.. మండల దీక్షలో భాగంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు కాకుండా గ్రామంలోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమం భక్తి భజన సంకీర్తనలతో గ్రామంలో ఆధ్యాత్మికత శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రమణ పంతులు వెంకటేష్ గౌడ్,నవీన్ రెడ్డి,నవీన్ గౌడ్,ధనంజయ, తీగల శ్రీనివాస్ గౌడ్,ఎర్ర గౌడ్,బుర్ర సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారం చేస్తు ప్రజలను వేదిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పట్టణం లో బస్వారాజు కనకయ్య, అనే వ్యక్తి ఉపాధ్యాయుడుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్కుంటూ మాములు జనాలకి వడ్డీలకి డబ్బులు ఇస్తూ వ్యాపారం చేస్తున్నాడు.డబ్బులు తీసుకున్న ప్రజలు ఆ డబ్బులు తిరిగి చెల్లించినను అప్పుగా రాసుకున్న కాగితం చింపివేయకుండా కొద్దీ రోజులు గడిచిన తర్వాత ఆ కాగితాని చూపిస్తూ నువ్వు నాకు అప్పు ఉన్నావు నా దగ్గర కాగితం ఉంది అని ఎవరైతే ఇంతకు ముందు అతడి దగ్గర అప్పు తీసుకున్నారో వారిని బెదిరించి వారిని భయబ్రాంతులకు గురి చేస్తూ మానసికంగా వేదించడం చేస్తున్నాడు. ఈ మధ్య జరిగిగిన ఒక సంఘటన ఏంటంటే చేర్యాల పట్టణం లో ఒక యువకుడు మాములుగా ప్రతి రోజు పట్టణం లోని చెరువు కట్టమీదకి వాకింగ్ వెళ్తున్నారు ఒక రోజు కట్ట మీద ఓపెన్ జిమ్ దగ్గర వ్యాయామం చేస్తున్న సందర్బంలో ఈ బస్వారాజు కనకయ్య అనే టీచర్ ఆ యువకుడిని పిలిచి నువ్వు నాకు 5000 రూపాయలు అప్పుగా ఉన్నావ్ ఎప్పుడు ఇస్తావ్ అని అడగడం జరిగింది. ఆ సమయంలో ఆ యువకుడు ఊరికే అంటున్నాడు లే అని లైట్ తీసుకున్నాడు ఎందుకంటే అసలు ఆ బస్వారాజు కనకయ్య అనే వ్యక్తి ఈ యువకుడికి గత రెండు సం. ల నుండి మాత్రమే తెల్సు ఇలా కొద్దీ రోజులు గడిచిన తరవాత చేర్యాల పట్టణ లో వీరభద్ర థియేటర్ దగ్గర వెంకట్ హొటల్ దగ్గర ఈ యువకుడు టీ తాగుతున్న సమయంలో బస్వారాజు కనకయ్య టీచర్ మళ్ళీ నువ్వు నాకు డబ్బులు ఇవ్వాలి అని అడగడం తో ఆ యావకుడికి చాలా ఆవేశం వచ్చి అతడితో గొడవకి దిగడం జరిగింది. అసలు డబ్బులు తీస్కొని వ్యక్తిని డబ్బుల తీసుకున్నట్టు పేపర్ సృష్టించి పట్టణం లో ప్రముఖ హొటల్ దగ్గర అప్పు ఇవ్వాలి అని డబ్బులు అడిగే సరికి ఆ యువకుడు చాలా మనోవేదనకి గురై డిప్రెషన్ లోకి వెళ్లడం జరిగింది. ఆ యువకుడి ఆరోగ్యం కూడా దెబ్బ తింది మరి ఇలా డబ్బులు ఇవ్వకుండా ఇచ్చినట్టు పేపర్లు సృష్టించి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న ఈ ప్రభుత్వ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలి, విధుల నుండి తొలగించాలని మాల మహానాడు సిద్దపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ కోరడం జరిగింది.

# పశు పోషణ జాగ్రత్తలు తీసుకోవాలి

# పేట మండల పశు వైద్యాధికారి నాగార్జున పాటిల్

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పాడి రైతులు తమ పశువుల పెంపకంలో పోషణ జాగ్రత్తలు తీసుకోవాలని పెద్ద శంకరంపేట మండల పశు వైద్యాధికారి నాగార్జున పాటిల్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని విరోచపల్లిలో జిల్లా పశుసంవర్ధక శాఖ సహకారంతో ఈరోజు పల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. రైతులకు పశుపోషణ పై అవగాహన కల్పించడంతోపాటు పాడి పశువులు సకాలంలో ఎదకు వచ్చేలా చూడాలన్నారు.. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి గోపాలమిత్ర జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్.. మహేశ్వర్ రెడ్డి పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సాయపల్లిలో మరో మూడు ట్రాక్టర్ల బ్యాటరీల చోరీ



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన చల్ల హనుమంత రెడ్డి, చల్ల సుదర్శన్ రెడ్డి, కవ్వం భాస్కర్ రెడ్డి అను రైతుల ట్రాక్టర్ల బ్యాటరీలు గురువారం రాత్రి చోరీకి గురయ్యాయి. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా వ్యవసాయ పొలం పనులు చేసుకుని భావి వద్ద ట్రాక్టర్లు నిలిపి ఇంటికి రావడం జరిగిందన్నారు. శుక్రవారం తెల్లవారిగా భావి వద్దకు వెళ్లి పొలం దున్నేను ట్రాక్టర్ స్టార్ట్ చేయగా ట్రాక్టర్ స్టార్ట్ కాకపోవడంతో ట్రాక్టర్ దిగి చూసేసరికి ముందు బాగ%శీ% ధ్వంసమై కనిపించిందన్నారు. గుర్తు తెలయని దుండగులు ట్రాక్టర్ ధ్వంసం చేసి ట్రాక్టర్ల బ్యాటరీలు దొంగలించినట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం ఈ సంఘటనపై స్పందించి నిందితులను గుర్తించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హృషికేష్ యాదవ్



రామాయంపేట మేజర్ న్యూస్: కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన హృషికేష్ యాదవ్ ఎన్నికైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు తెలిపారు. నాకు సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల కుఎల్లవేళలా రుణపడి ఉంటాను.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఆదేశాలతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నా వంతు సహకారం అందిస్తూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.


## మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో

### యూత్ అధ్యక్షుడికి సన్మానం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల యూత్ అధ్యక్షుడుగా ఎన్నికైన లౌడ్యా రామచందర్ నాయక్ శుక్రవారం మైనంపల్లి హనుమంతరావు స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్ నాయక్ శాలువాతో సన్మానించి అభినందించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురాం గౌడ్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ల ఆదేశాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతంచేయాలని ఇంజనీరింగ్ ,విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కళాశాలలు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు) , సాంఘీక సంక్షేమశాఖ, ,గిరిజన సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాలలో మౌలిక వసతుల అభివృద్ధి పై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులు ,వసతి గృహ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాటాడుతూ , ప్రతీ విద్యాసంస్థలో తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలను సమర్పించాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన పనుల వివరాలను సమర్పించాలని వసతిగృహ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తి కాలేని పనులను గుర్తించి, వాటి ప్రాధాన్యతను బట్టి నివేదికలు తయారు చేయాలని సూచించారు.పాఠశాలల్లో జరిగిన మరమ్మతులు నివేదిక లు అందించాలని తెలిపారు . కొన్ని పాఠశాలల్లో రిపేర్లు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తించి, వాటిని సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో నీటి సరఫరా, మరుగుదొడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించి వాటి మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.వసతిగృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు . భోజనం నాణ్యతను పరిశీలించడానికి అధికారుల తరచు సందర్శనలు చేయాలని సూచించారు. వసతిగృహాల్లో శుభ్రత పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి రోజు శుభ్రతను పరిశీలించాల్సిన బాధ్యత ఎంపీడీవోలకి, గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు ఉందని ఆమె స్పష్టం చేశారు.పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలు, చెత్త,, అపరిశుభ్రతను తొలగించాల్సిన భాద్యత ఎంపీడీఓలు,పంచాయతీ సెక్రెటర్లదేనని కలెక్టర్ స్పష్టం చేశారు . ఈ పనిని



పంచాయతీరాజ్ అధికారులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్ అంశంపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఈ ఈ పి ఆర్ జగదీష్ , డి ఇ ఓ వెంకటేశ్వర్లు ,వెనుకబడినతరగతుల సంక్షేమశాఖ జగదీశ్ ,ఆర్ సి లు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేతోడిస్ట్ చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన మేతోడిస్ట్ చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్.పి సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ సర్పంచ్ లు అనిత గుండె రావు పాటిల్,రచయ్య స్వామి మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి శ్రీకాంత్ స్వామి ,జేయంత్, మరియు వివిధ గ్రామాల చర్చ్ పస్టర్ లు మరియు షాపూర్ గ్రామ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డా|| బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా|| బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి చేర్యాల లో ఘన నివాళులు అర్పించిన జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డా|| పల్లా రాజేశ్వర్ రెడ్డి.

# గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం

## : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం అని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శుక్రవారం మెదక్ పట్టణం టీఎస్ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకం పథకంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు , నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.జిల్లాలో వందశాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా. నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని పంజాబ్, ఆంధ్రప్రదేశ్,రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు200 యూనిట్ల వరకు జీరో బిల్లు అందిస్తున్నట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు.రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో 8 సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63, 160 ట్రాన్స్ఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం నెలకు 10,000 ఆదాయం రాయితీపొందుతున్నారని చెప్పారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ,విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు



పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లాల గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సూపరిండెంట్ డిస్కం శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డి. ఈ ఆపరేషన్ గరుత్మంత రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీల పై సమీక్ష సమావేశం



రేగోడు మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ క్రీడా పోటీల పైన ‹మీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించామని తహసీల్దార్ నరేష్ తెలిపారు.ఈ నెల 10,11 తేదిలలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేక అధికారి మత్స్య శాఖ ఏడి మల్లేషం సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడ పోటీల్లో ఆసక్తి గల అభ్యర్థులు 14 నుండి 25 సంవత్సరాలు కలిగిఉండాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణల రేగోడ్ లో నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు. వెబ్సైట్ https://cmcup2024.telangana.gov.in ద్వారా ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సీతారావమ్మ, ఎస్సై పోచయ్య, ఎంఈవో గురునాథ్, పీఈటీలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది

## -ఎన్.శంకర్, మండల విద్యాధికారి, సదాశివపేట మండలం

సంగారెడ్డి మేజర్ న్యూస్....సదాశివపేట పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలను,ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. సిద్దాపూర్ కాలనీలో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల పేరు మీద రిజిస్టర్ అయిన పాఠశాల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలగా పేరు మార్చి నడపబడుతుందని ఇటీవల వార్తా పత్రికలో వచ్చిన సమాచారం మేరకు పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఇదివరకే ఈ పాఠశాలకు షోకాజ్ నోటీసులు ఇచ్చినా యధావిధిగా శ్రీ చైతన్య పాఠశాల పేరు మీద నడపబడుతుందని తెలుసుకొని,పాఠశాలలో గల బోర్డులపై, ఫ్లెక్సీలపై,బస్సులపై నోటుబుక్స్ పై శ్రీ చైతన్య పేరును తొలగించడం జరిగిందని, మరొకసారి షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని మార్పు రాని ఎడల, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశం మేరకు పాఠశాలను పూర్తిగా సీజ్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,ఇదే విధంగా సదాశివపేట మండలంలో గల ఇతర ఏ ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ నిర్దేశించిన పాఠశాలల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.






## ప్రజా పాలన ప్రజా-విజయోత్సవలలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సన్మానించి స్వెటర్లను మరియు నిత్యవసర సరుకులను అందజేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సన్మానించి మరియు నిత్యవసర సరుకులను మరియు నారాయణి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో స్వెటర్లను మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖే నియోజకవర్గ ఆర్డీవో అశోక్ చక్రవర్తి మరియు మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు సద్దాం, వివేకానంద, హనుమా%శీ%డ్లు, రాజేష్, రామకృష్ణ, మాజిద్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాజా మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి

**- ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు. - చిన్న శంకరంపేట తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన - కలెక్టర్ - మోడల్ స్కూల్, కేజీబీవీ లలో ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.**



శుక్రవారం చిన్న శంకరం పేటలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ మోడల్ స్కూల్, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో ,1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు కలవని వీటన్నిటిని పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయి-ంలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు , కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో , వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు.జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన



కనబడుతుందని , పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట ఎమ్మార్వో మాన్నాన్, ఎంపీడీవో సంబంధిత ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివార్ల అర్పించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు,భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు.భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు.దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడు.ఆయన చూపిన బాటలో,చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి.ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి.అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని కార్పొరేటర్ గారు తెలిపారు.వారితో మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్,పీటర్,కావలి నగేష్,ఐలేష్,రంజీ,రఫీ,సామ్యూల్ వినయ్ కుమార్,సంతు,రవి గౌడ్,సామ్రాట్,రమేష్,హన్మంతు,సుంకు స్వామి,దాస్,బాలయ్య తదితరులు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని రాజీవ్ చౌక్(చౌరస్తా) లో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఏస్.సి (డాక్టరేట్)పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారు అని అన్నారు అలాగే న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాల్లో పరిశోధనలు చేశాడు మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా ఆర్థికవేత్తగా పనిచేశారు,భారత దేశ రాజ్యాంగ వ్యయస్థాపన కోసం ఆయన కృషి చేశారు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట రమేష్ చౌహాన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాజా మాజీ సర్పంచ్ లు అనిత గుండె రావు పాటిల్, ప్రభాకర్ రెడ్డి శంకర ముదిరాజ్, గైనీ సాయిలు,కిషన్ నాయక్,బాబు రావు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,మరియు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ సాక్షిగా అగని నిర్బంధాలు..

**అంబేద్కర్ వర్ధంతి రోజున నివాళులు అర్పించడానికి వెళ్లనివ్వరా...**
**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హౌస్ అరెస్ట్**



దుబ్బాక ఆర్ సి. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హౌస్ అరెస్ట్ ల పర్వం కొనసాగుతుంది. ఇప్పటికే పదుల సార్లు ఎమ్మెల్యేను హౌస్ అరెస్ట్ చేశారు.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం లో కార్యక్రమం లో పాల్గొనడానికి వెళుతున్న ఎమ్మెల్యే ను స్థానిక పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హౌస్ అరెస్ట్ లు తప్ప ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అమలు చేసే సత్తా లేక ప్రశ్నించే వారిపై హౌస్అరెస్టులు,అక్రమ-అరెస్టులు చేస్తున్నారు అని పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన హామీల గురించి ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులు,హౌస్ అరెస్టులు చేస్తున్నరన్నారు.తాటాకు చప్పుళ్లకు బి ఆర్ ఎస్ నాయకులు అదిరేది లేదు,బెదిరేది లేదన్నారు. మాకు పోరాటాలు ఉద్యమాలు కేసులు,అరెస్టులు కొత్త కావని ఆయన పేర్కొన్నారు.

## పాఠశాలలను డిఇఓ ఆకస్మిక తనిఖీ



మేజర్ న్యూస్,నంగునూర్: నంగునూరు మండలలోని వివిధ పాఠశాలలను శుక్రవారం డిఇవో ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని హుస్నేన్ నగర్, నంగునూరు బిసి కాలనీ,ఘనపూర్ ,కొండంరాజుపల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు చదవడం రాయడం వంటి అంశాలను పరిశీలించారు.ఘనపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైనా చర్యలు ఉంటాయన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని చూచించారు. ఆయన వెంట నంగునూ రు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే దేశానికి రక్ష :షాడగొండ జనార్ధన్ రెడ్డి

సిద్ధిపేట:మేజర్ న్యూస్: న్యాయవాదుల సంఘం సిద్దిపేట ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షాడగొండ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంతో పాటు స్వతంత్రం సిద్ధించిన పాకిస్తాన్ ఇప్పటికీ ఆర్థిక, రాజకీయ,సామాజిక అస్థిరతగా ఉందని,కానీ మన దేశంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్ల స్థిరత్వం కలిగిన ప్రభుత్వాలతో ప్రజలు శాంతియుతంగా జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇది అంబేద్కర్ ఆలోచనల వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కాంతారావు,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ముదిరాజ్,కోశాధికారి కర్రోళ్ల బాబు, మహిళా రిప్రెసెంటేటివ్ కే.సూర్యకళ, సీనియర్ న్యాయవాదులు,చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ నాయిని బాలయ్య,తుంగ కనకయ్య,ఏ.బాపూ రావు,ఆత్మ



రాములు,మల్లికార్జున్,ఆదినారాయణ యాదవ్,కమాలుద్దీన్,బాబు,సాగర్, మహిళా న్యాయవాదులు లావణ్య,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత మత్తులో తూలుతుంది : బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: ప్రస్తుత సమాజంలో మారకద్రవ్యాలు ప్రమాద స్థాయికి చేరినట్లు కనిపిస్తుందనీ రాష్ట్ర బీ ఆర్ ఎస్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రము లోని శ్రీసీతారాముల కళ్యాణ మండపం లో ఆంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలాంటి పల్లెలకు కూడా డ్రగ్స్ రావడంతో గ్రామీణ ప్రాంత యువత భవిష్యత్తు మత్తులో తూలుతోందనీ అవేదన వ్యక్తం చేశారు. గతంలో పట్టణ ప్రాంతాల్లో,కార్పొరేట్ కళాశాలల్లో, ఫిలిం ఇండస్ట్రీలో, క్లబ్బుల్లో పబ్బుల్లో మాత్రమే దొరికే మాదక ద్రవ్యాలు ( డ్రగ్స్ ) ఇప్పుడు పచ్చలని పల్లెలకు కూడా చొరబడి యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తుందన్నారు. ఒక వ్యక్తి, కుటుంబం లేదా ఒక గ్రామం మాత్రమే కాదు డ్రగ్స్ మొత్తం సమాజాన్ని ప్రమాదకరంగా మారుస్తుందన్నారు.

ఈ గ్రామ పౌరులుగా డ్రగ్స్ వాడకూడదనే విషయాన్ని మరియు దానితో వచ్చే అనర్థాలను గ్రామంలోని ప్రతి ఒక్కరికి తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజాన్ని మరియు డ్రగ్స్ రహిత గ్రామాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఆంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 22 వరకు మిరుదొడ్డి మండలంలో జరిగే రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ రన్ లో పాల్గొని మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజు రన్నింగ్ అలవాటు చేసుకుని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాస రాజు,నరసింహ రెడ్డి, ఆయిలయ్య,రమేశ్, కొండల్ రెడ్డి,కుమార్,సదానందరెడ్డి,విజయ్,వెంకట్ రాం రెడ్డి,హరికుమార్,హరి,విష్ణు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల ఏర్పాటు

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని వీరాపూర్,పెరుకబండ గ్రామాలలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ చింతకింది పర్శరాములు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను నియమించారు. వీరాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిలుముల రవీందర్,ఉపాధ్యక్షులుగా గాలిపెల్లి శ్రీనివాస్,రడం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా చిలుముల శ్రీకాంత్,సహాయ కార్యదర్శిగా ప్రశాంత్,ప్రచార కార్యదర్శిగా కుమారస్వామి, గౌరవ సలహాదారులుగా చిలుముల దేవదాస్,గాలిపల్లి రాజమల్లు,పెరుకబండ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొంపెల్లి సుమన్,ఉపాధ్యక్షులుగా వడ్లూరి రామచంద్రం,కొంపెల్లి స్వామి,ప్రధాన కార్యదర్శిగా బట్టు ప్రసాద్,సహాయ కార్యదర్శిగా అరవింద్,ప్రచార కార్యదర్శిగా విజయ్,గౌరవ సలహాదారులుగా చిలుముల ఎల్లయ్య,కొడముంజ దుర్గ మల్లయ్య,చంద్రయ్య లను



ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు చింతకింది పర్శరాములు కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాడిచెట్టు భూమయ్య,వడ్లూరి పర్శరాములు, బోనగిరి గంగారం,ఆనంద్,లింగాల బాబు,మాంకాల రాజు,కర్రావుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు : మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ బిజెపి పార్టీలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం లో భాగంగా చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంలో 55143 ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇచ్చిందని తెలిపారు. కెసిఆర్ పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు ఇయ్యలేదని ఇందిరమ్మ పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మనోహర్ ప్రధాన కార్యదర్శి ఊ ఊట్ల శ్రీధర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హలీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్య మహేష్, మాజీ సర్పంచులు రామడుగు బాలరాజు, బోయిని శ్రీనివాస్, ఇట్టబోయిన కనక చంద్రం, సుంకోజు శ్రీశైలం, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ ఇర్రి రమణారెడ్డి, పుల్లూరి రాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో/ రైట్ అప్ - కుకునూరు పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిళులర్పిస్తున్న దృశ్యం

### ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కుకునూర్ పల్లి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను కుకునూరుపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్నరాజీగాని మధు. గడ్డం నరేష్ బక్కని యాదగిరి చిన్నోళ్ల మల్లేశం మల్కి రాజు మల్కి నరసయ్య కనక ప్రసాద్ గౌరారం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ. రాజ్యాంగం ఏ ఒక్క కులానికి కోసమో రచించింది కాదని ఆ దేశంలోని ప్రజలందరికీ అన్ని వర్గాలకు అన్ని మతాలకు అన్ని కులాలకు సమాన హక్కులు కల్పించిందన్నారు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 18.సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనదైన అన్నారు సమాన పనికి సమాన వేతనం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు.

## ఆశయాల అనుసరణీయనే నివాళులు...

### -యువజన సంఘం అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



బెజ్జంకి,సూర్యన్యూస్: భారత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ ఆయన ఆశయాలను అనుసరించడమే అంబేద్కరుడికి అందించే అసలైన ఘన నివాళు లని ఆయా రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవాన్ని నిర్వహించగా. కాంగ్రెస్,బీఆర్ఎస్,సీపీఐ(ఎం),సీపీఐ,స్వేరోస్ నెట్ వర్క్,ప్రజా సంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అయా గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి దినోత్సవం. మండల పరిధిలోని రేగులపల్లి,గుగ్గిల్ల,గాగిల్లపూర్,లక్ష్మీపూర్,బేగంపేట,వడ్లూర్,గూడెం,కల్లేపల్లి,గుండారం,దాచా గ్రామాల్లో యువజన సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వల్లంపట్లలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన..

## గ్రామ మాజీ సర్పంచ్ టి శ్రీనివాస్



దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారత తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కుల మతాలకతీతంగా సబ్బండ కులాలు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకంతో పాటు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ డి చంద్రయ్య, మాజీ టెలికాం సభ్యులు వనం కనకయ్య, దోసల శంకర్ బండ నర్సింహులు (లాయర్) ఇనుప రాజనర్స్ బీమరి బాల శేఖర్ సోనమైన నర్సింలు గడ్డం శ్రీనివాస్ గౌడ్ మోతోజీ వెంకట చారి కొమిరే నరేష్, కమ్మరి దేవరాజ్ దోసల ముత్యం బొందన గారి మల్లేశం ఎండి హుస్సేన్ సిద్ధార్థ పులే తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే ఘనవిజయం

## : టిపిసిసి అధికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు



గజ్వేల్ మేజర్ న్యూస్ : యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు అయినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఈరోజు గెలుపొందినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోనారి రాజు లను ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది అలాగే వీరి తోపాటు గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధ్యక్షులు మరియు గజ్వేల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులుగా ప్రధాన కార్యదర్శిలు గా గెలుపొందినటువంటి కరుణాకర్ రెడ్డి నందకుమార్ కిషోర్ సమీర్ సాయికుమార్ ఉమామహేశ్వర్ రాజు సూరజ్ సల్మాన్ శ్రావణ్ దాసు సింగం స్వామి కొంచెం రవి ప్రభుదాస్ కిరణ్ వీరందరూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ ఘనంగా సత్కరించడం జరిగింది పార్టీకి యువజన నాయకులు సీనియర్ నాయకులైన ఎన్నో ఒడిదుడుకులకు గురైన కష్టాలను ఎదుర్కొని వీరందరూ గెలిచారని కాంగ్రెస్ పార్టీ కంకణబద్ధులై రేపు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ సైనికుడు పనిచేయాలని బండారు శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదిగిరి లీగల్ సేల్ నాయకులు గోపాలరావు గజ్వేల్ మాజీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ కప్పరి బాను ప్రకాష్ రావు ఇన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రవీణ్ ఎండి జానీ ప్రవీణ్ సయ్యద్ బాబా మామిడి కృష్ణ కిషోర్ రతన్ రాజు భాను జాలిగామ శ్రీనివాస్ రాజు యాదగిరి శ్రీకాంత్ వీరందరూ పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు అయినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఈరోజు గెలుపొందినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోనారి రాజు లను ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది అలాగే వీరి తోపాటు గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధ్యక్షులు మరియు గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులుగా ప్రధాన కార్యదర్శిలు గా గెలుపొందినటువంటి కరుణాకర్ రెడ్డి నందకుమార్ కిషోర్ సమీర్ సాయికుమార్ ఉమామహేశ్వర్ రాజు సూరజ్ సల్మాన్ శ్రావణ్ దాసు సింగం స్వామి కొంచెం రవి ప్రభుదాస్ కిరణ్ వీరందరూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ ఘనంగా సత్కరించడం జరిగింది పార్టీకి యువజన నాయకులు సీనియర్ నాయకులైన ఎన్నో ఒడిదుడుకులకు గురైన కష్టాలను ఎదుర్కొని వీరందరూ గెలిచారని కాంగ్రెస్ పార్టీ కంకణబద్ధులై రేపు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ సైనికుడు పనిచేయాలని బండారు శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదిగిరి లీగల్ సేల్ నాయకులు గోపాలరావు గజ్వేల్ మాజీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ కప్పరి బాను ప్రకాష్ రావు ఇన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రవీణ్ ఎండి జానీ ప్రవీణ్ సయ్యద్ బాబా మామిడి కృష్ణ కిషోర్ రతన్ రాజు భాను జాలిగామ శ్రీనివాస్ రాజు యాదగిరి శ్రీకాంత్ వీరందరూ పాల్గొన్నారు.

# 6 మరియు 19 వార్డులలో చిత్తపై అవగాహన నిర్వహించిన

## మున్సిపల్ చైర్మన్ ఎం సి రాజమౌళి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 6వ మరియు 19వ వార్డ్ లలోని తడి చెత్త పొడి చెత్త పై అవగాహనలి కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ చైర్మన్ Nc. రాజమౌళి మరియు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య చైర్మన్ NC రాజమౌళి గారి అధ్యక్షతన ఇట్టి కార్యక్రమాన్ని కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్ తెలియజేసారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మురికి కాలువలో, వార్డ్ లలో ఖాళీ ప్రదేశాలలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిడడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను వేరు చేసిన వారిని చైర్మన్ NC రాజమౌళి కమీషనర్ గోల్కొండ నర్సయ్య శాలువాతో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రోజు కూడా ఇలాగే కొనసాగించాలి వారికీ తెలిపారు. అలాగే రోజు ఒక వార్డ్ లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ కౌన్సిలర్ B. రజిత మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, వార్డ్ అధ్యక్షులు, RPలు, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట మేజర్ న్యూస్: పెద్ద మాసన్ పల్లి గ్రామానికి చెందిన పన్యల వెంకటేశ్వర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట లో శుక్రవారం రోజున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధారి లత, నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,మహిపాల్ రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి,సీనియర్ జర్నలిస్ట్ ఆల్వాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ఆర్ సి. సూర్య మేజర్ న్యూస్: బాధిత కుటుంబాలను ఆదుకోవడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున శ్రీశైలం క్యాన్సర్ బారిన పడిన బాధితునికి 5.00.000/-(ఐదు లక్షల) ఎల్వోసి చెక్కును హైదరాబాద్ తన నివాసంలో లో బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్,: అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్ ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం పద్మారెడ్డి ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు పంజా రవి పంజా మహేందర్ పంజా బాబు పాతూరి భూపాల్ రెడ్డి షేర్ పల్లి స్వామి,ఉత్తమ్ నరేష్, కూతురి చందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్...నో డ్యూ సర్టిఫికెట్ జారీ కోసం రూ. 15 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న కల్హేర్ మండల్ మహదేవపల్లి కార్యదర్శి సి. ఉమేష్ ను రెడ్ హ్యాండ్ గా శుక్రవారం పట్టుకున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామంలో చేపల దుకాణం ఏర్పాటుకు బ్యాంకు నుండి రుణం పొందడానికి ఫిర్యాదు దారుడు నో డ్యూ సర్టిఫికెట్ మంజూరు కోసం మహాదేవపల్లి కార్యదర్శి ఉపేష్ ని సంప్రదించగా రూ. 15 వేలు లంచం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో లంచం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందన్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి సి.ఉమేష్ ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా లంచం అడిగినచో తెలంగాణ హైదరాబాద్ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని పేరు గొప్యంగా ఉంచుతామన్నారు.

## పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి

# రూ. 21 లక్షల భీమా చెక్కు అందించిన ఎస్బిఐ డివిజనల్ మేనేజర్




నారాయణఖేడ్ మేజర్ న్యూస్: ఇటీవల మరణించిన పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి రూ. 21 లక్షల భీమా చెక్కును ఎస్బిఐ లైఫ్ సంగారెడ్డి డివిజినల్ మేనేజర్ ఎ పవన్ కుమార్ అందజేశారు. నిజాంపేట పోలీసుస్టేషన్ లో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కొన్నిరోజుల క్రితం డెలివరీ సమయంలో కవల పిల్లలకు జన్మనిచ్చి మరణించింది. ఆమె స్వగ్రామం సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం హంగిర్గ(కె). ఆమె నిజాంపేట్ లో పోలీసుకానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న క్రమం లో ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ స్వధాన్ పాలసీ ని సంవత్సరానికి ₹32,000 రిటర్న్ అఫ్ టర్మ్ పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆమె ప్రసవ సమయం లో మరణించడం తో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.21లక్షల భీమా ఆమె భర్త చికోడ్ ఆకాష్ కు చెక్కు అందించారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి ఎస్బిఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ ఏ పవన్ కుమార్ తో పాటు నారాయణఖేడ్ బ్రాంచి మేనేజర్ పీవీ సాయి కిషోర్, డెవలోప్మెంట్ మేనేజర్లు దత్తరెడ్డి, గోపాల్,జి పండరి, లైఫ్ మిత్ర నిరంజన్ పాల్గొన్నారు.

# మద్దూర్ దూల్మిట్ట మండలాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మర్మాముల గ్రామంలో గ్రామస్తులు అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మనోహర్ మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హోలీ, నాయకులు తాజ్ మహమ్మద్, ఇర్రి రమణారెడ్డి, వేల్పుల ప్రకాశం, సత్యనారాయణ పండుగ వేణుగోపాల్ ఆయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులెక్కడ..? అక్రమ వెంచర్ల వైపు చూడరా..?

## అధికారుల చర్యలు శూన్యం

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండలం పరిధిలో మందాపూర్ పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణ వెంచర్ వైపు కన్ను ఎత్తిచూపని అధికారులు. అక్కడ ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఎలాంటి గృహ నిర్మాణాలు నిర్మించడానికి వీలు లేదు. అయినా ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తూ.. వెంచర్ లో నిర్మిస్తున్నారు కొందరు రియల్టర్లు. అనుక్కున్నదే తడవుగా చకా చకా నిర్మాణ పనులు మొదలెట్టారు. ఎవరికీ కనిపించకుండా భూమి చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేశారు. బహుళ అంతస్తులు నిర్మించిన ఆ వెంచర్ వైపు అధికార యంత్రాంగం కన్నెత్తి కూడా చూడడం లేదు.నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్ నిర్మాణం జరుగుతున్నా అధికారులు అక్కడ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

ఇక్కడ అన్నీ కామన్.. : ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకువడంలేదు. అధికారుల అలసత్వమే ఆయుధంగా అక్రమార్కులు తాము అనుకున్న పనిని సులువుగా పూర్తి చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ధనార్జనే ధ్యేయంగా పనిచేసే రియాల్టర్లు యథేచ్ఛగా పని పూర్తి చేసుకుంటున్నారు. ఎవరైనా ఈ అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే ఈ ప్రాంతంలో ఇదంతా కామన్ అనే విధంగా సమాధానాలు చెప్పడం విడ్డూరం. పైగా తమ నిర్మాణాలను ఎవరు ఆపలేరని తమ పని తాము పూర్తి చేసుకుని వెళ్తాము అన్న దర్జా ఇక్కడ వ్యాపారుస్తులలో విస్తరించిపోయింది. అక్రమ నిర్మాణాలపై ఎన్ని పత్రికలలో ప్రచురితమైతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో ఇదే అదునుగా అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు. ప్రధాన రహదారి పక్కనే పెద్ద ఎత్తున వెంచర్ నిర్మాణ పనులు జరుగుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న అక్రమ వెంచర్ వ్యవహారంపై పత్రికలలో ఎన్నిసార్లు వచ్చినా అధికారులు స్పందించడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. చర్యలు తీసుకోవడం మాట పక్కన పెట్టి కొందరు అధికారులు సదరు వెంచర్ నిర్వాహకులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇక్కడ ఎటువంటి నిర్మాణ పనులకు అనుమతులు లేకున్నా,అధికారుల సహకారంతో దర్జాగా వెంచర్ నిర్మాణ పనులు సాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకుని మండలపరిధిలో లోని మందాపూర్ పంచాయితీ శివారులో జరుగుతున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అధికారులను అడిగితే అక్కడ నిర్మాణ పనులు జరుగుతున్నాయా! అంటూ తమకేం తెలియనట్లు ఎదురు ప్రశ్నలు వేయడం గమనార్హం.. ఆ విషయమే తమకు తెలియదని,ఇంత వ్యవహారం నడుస్తుందా ఒకసారి వెళ్లి పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.రెవెన్యూ, పంచాయతీ శాఖలకు సంబంధించిన అధికారులని ప్రశ్నిస్తే ఈ విషయని పై అధికారులకు తెలియజేస్తాం అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

**- హుండీ ఆదాయం రూ.28,42,481**

**- అన్నదానం హుండీ ఆదాయం రూ.1,61,939**



పటాన్ చెరు మేజర్ న్యూస్...పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డ నందు స్వయంభుగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. శ్రీ సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 100 రోజుల హుండీ ఆదాయం రూ.28,42,481 (ఇరవై ఎనిమిది లక్షల నలబై రెండు వేల నాలుగు వందల ఎనభై ఒక రూపాయలు), అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ.161,939 (ఒక లక్ష అరవై ఒక వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ ఎన్.లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, అయ్యప్ప పంతులు, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్తో ఆవు మృతి



కొమురవెల్లి మేజర్ న్యూస్ :కరెంట్షాక్ కొట్టి ఆవు మృతిచెందిన ఘటన శుక్రవారం కొమురవేల్లి మండల కేంద్రంలో జరిగింది. పోతుగంటి రవికు చెందిన ఆవు మేసుకుంటూ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది. ట్రాన్స్ఫార్మర్ వైర్లు కిందకి ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, సుమారు రూ.70వేల ఆవు చనిపోవడంతో రైతు ఉపాధి కోల్పోయానానీ రొధించాడు. తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రవి కోరాడు.

# రేగోడ్ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్

## జూనియర్ కాలేజ్ ఇండస్ట్రియల్ ప్రోగ్రాం



రేగోడ్ మేజర్ న్యూస్: విద్యార్ధులకు విద్యతో పాటు వృత్తి విద్య పై అవగాహన కలిగి ఉండాలని వృత్తి విద్యా శిక్షకులు గీతా , మోడల్ స్కూల్ ప్రవీణ అన్నారు. శుక్రవారం వృత్తి విద్యా కమీషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు 10వ తరగతి,విద్యార్ధులకు హాస్పిటల్ వారి సహాయంతో ఫీల్డ్ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్ధులనుల కు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లో అయినా పద్మలయ నర్సింగ్ హెూం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకవెళ్లి ఓటీ సేవలు ఎక్సరే రక్తనమోన శాంపిల్ బిపి పల్స్ రేట్ ఇంజక్షన్స్ వివిధ రకాలైన శిక్షణ గురించి వివరించడం జరిగింది మరియు, ప్రోగ్రామ్స్ పై నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ధులకు విద్యతో పాటు వృత్తి విద్యపై కూడా అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ ట్రిప్ కు తీసుకువెళ్లడం జరిగిం దన్నారు. విద్యార్ధులకు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాలు ద్వారా బోధన చేయటం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ గీతా, ప్రిన్సిపల్ ప్రవీణ పాల్గొనడం జరిగింది.

# యోగ మానవ జీవన వేదం

# బిజిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహకారమ-ంతో "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో" భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్ మాట్లాడుతూ యోగ మానవ జీవన వేదమని, ప్రతిరోజు యోగ మరియు ప్రాణాయామము చేయడం వల్ల శారీరిక ఆరోగ్యముతో పాటు మానసిక వికాసము కూడా కలుగుతుందని తెలిపినారు. ప్రపంచానికి యోగాలో భారత దేశము గురువని, అందుకే ప్రతి సంవత్సరం జూన్లో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని, యోగ వల్ల ప్రపంచంలో భారత కీర్తి ప్రతిష్టలు పెరగడమే కాకుండా భారత ప్రజల యొక్క జీవన విధానాన్ని ప్రపంచ ప్రజలు అనుసరించడానికి అవకాశం ఏర్పడిందని, ప్రపంచంలో అనేక దేశాలు భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, యోగా వంటి వాటిని అనుసరించడానికి ప్రయత్నం చేస్తున్నారని, అది మన భారతదేశానికి గర్వించదగిన విషయమని తెలిపినారు. భారతదేశ పూర్వికులు భారతీయులకు అందించిన ఒక అపూర్వమైన శక్తి ,మానవ జీవితాన్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కావలసిన ఒక శక్తివంతమైన ఆయుధము యోగా అని తెలిపినారు. యోగా అనేది ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకొని



నిర్వహించే జీవన విధానం అని, ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరానికి రక్తప్రసరణ సక్రమంగా జరిగి రక్తపు పోటు తగ్గించడానికి అవకాశం ఉందని, దీనివల్ల శరీరము మరియు మనసును అదుపులో పెట్టుకుని సక్రమ జీవన విధానాన్ని మనము అనుసరించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపినారు. కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులచే యోగా మరియు ప్రాణాయామాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశ్విని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత అబ్రహం, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, ఇతర సీనియర్ అత్యాపక బృందము మరియు అధ్యాపకేతర బృందము, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు..

**- తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68.వ, వర్ధంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలతో నివాళులర్పించిన తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు. ఈ సందర్భంగా సుక్కల నాగరాజు మాట్లాడుతు డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ ఎన్నో త్యాగాలతో తన కుటుంబ సభ్యులను కోల్పోయి త్యాగాలతో వ్రాయబడ్డ రాజ్యాంగం అన్నారు. ఈ కార్యక్రమం లో కిష్టపురం రాజు, ఎమ్ఎస్పి మండల అధ్యక్షులు కోలుకుందే మోహన్, మారేపల్లి రమేష్, నిజాంపురం మాణిక్, మారేపల్లి సాయి కుమార్, మారేపల్లి మల్లేశం, సూర్ణ రాజు, తుడుం సతీష్, దేవరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడు మృతి



కొండపాక మేజర్ న్యూస్:మండల పరిధిలోని సిరిసినగండ్ల గ్రామంలో చెంది భాను 22 సంవత్సరాలు యువకుడు ఉరి వేసుకుని మృతి చెందినట్లు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు మృతుడు గత మూడు నెలల నుండి ఏమి పని చేయకుండా తిరగడంతో డబ్బుల కోసం తన తల్లిదండ్రులను చెంది భూమయ్య యాదవ లను ఇబ్బంది పెడుతున్నారని వారు తెలిపారు వారి ఆర్థిక స్థోమత దీన స్థితిలో ఉండడంతో తమ కూతురు కార్తీక ను మే న వారికి పెళ్లి చేయడానికి నిశ్చయించుకున్నారు మృతుడు భాను మీనవారికి ఇవ్వద్దని విభేదిస్తూ ఇంట్లో గొడవలు చేస్తున్నడంతో తల్లిదండ్రులు ఎంత సర్ది చెప్పినా వినడం లేదని అన్నారు గురువారం మృతుని తల్లిదండ్రులు చెల్లి కూలి పనికి వెళ్లగా భాను ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని మృతి చెందినట్లు సిఐ తెలిపారు మృతుని తల్లి యాదవ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో

**- మహిళ పోలీస్ స్టేషన్ ను కిశోర బాలికలు సందర్శన.**

**- శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలు పై అవగాహన**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి మహిళ పోలీస్ స్టేషన్ ను కిశోర బాలికలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి మాట్లాడుతూ బాలికలు శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలను మరియు అవగాహన కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని తెలియజేయడం జరిగింది. సరైన పోషకాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించి ఉన్నత అభివృద్ధి సాధించాలని సూచించారు. హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 ,181 ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీల మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలను మరియు చట్టాలను ,శిక్షలను వివరించారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికలు విద్య మీద దృష్టి పెట్టాలి అని సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా వుండాలి అని తెలియ జేశారు. 100 నెంబర్ నీ ఉపయోగించుకోవాలి అని



సూచించారు. భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సునీత బాయ్, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి , సఖి CA కల్పన, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు,భరోసా సమన్వయ కర్త దేవా లక్ష్మి,పోలీస్ ఉమెన్ శాఖ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు . అదే విధంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని కె లలిత కుమారి మరియు విద్యార్థినులు భరోసా సెంటర్ సందర్శించడం జరిగింది.

# రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంది : బీఆర్ఎస్ నాయకులు



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజా పాలన కాదు, రాక్షస పాలన సాగుతోందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ములకల కనకరాజు, కీసరి పాపయ్యలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన కొన సాగిస్తున్నాడని, రాష్ట్రంలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు తప్ప అభివృద్ధిపై సోయి లేదన్నారు. ప్రజల శ్రేయస్సును గాలి కొదిలి కేవలం బిఆర్ఎస్ పార్టీ పైన..ముఖ్యంగా హరీష్ రావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మి రేవంత్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయామని, కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించలేకపోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల గొంతుక హరీష్ రావును అక్రమ అరెస్ట్ లతో నిర్బంధిస్తున్నారని, ప్రశ్నించే గొంతును నొక్కాలని చూడటం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, గురుకుల విద్యార్థులపై దృష్టి సారించి పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

# అందరికీ సమానాత్వాన్ని అందించాలన్నదే అంబేద్కర్ లక్ష్యం -పుల్లూరులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: అందరికీ సమానత్వాన్ని అందించాలన్నది అంబేద్కర్ లక్ష్యమని పుల్లూరు ఏపీజీవీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గుడిసె విజయ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, మహిళల హక్కులే లక్ష్యంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పుల్లూరు ఉమేష్, కిరణ్, స్వామి, శ్రీనివాస్, యాదగిరి, చంద్రం, కనకయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడవద్దు

**- కోహెడ ఎస్ఐ అభిలాష్,**



కోహెడ మేజర్ న్యూస్ :గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోహెడ ఎస్ఐ అభిలాష్, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కోహెడ మండల కేంద్రంలో గ్రామ శివారు ప్రాంతం జూనియర్ కాలేజ్ పరిసర ప్రాంతాలు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.